క్లుప్తంగా

ధర్నాను జయప్రదం చేయండి

చండూరు : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ ఊశయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించాలని డిమాండ్ చేశారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా శేఖర్‌గౌడ్

చండూరు : గౌడ సంఘం చండూరు మున్సిపాలిటీ అధ్యక్షుడిగా భీమనపల్లి శేఖర్‌గౌడ్‌ను ఆ సంఘం సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చండూరు గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, బోడ రామలింగం, పందుల వెంకటేశం, మోగదాల దశరథ, హిమగిరి, పాలకురు శీను, వెంకన్న, బోడ విజయ్ పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం

కనగల్ : జాతీయ పంచాయతీ అవార్డు గ్రహీత కనగల్ సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్య గౌడ్, ఉప సర్పంచ్ పెద్దులును ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి సన్మానించారు. నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లేపల్లి పరమేష్, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు హఫీజ్, వెంకటయ్య, జాన్‌రెడ్డి, అల్లి సుభాష్, జగతయ్యలు పాల్గొన్నారు.

పూలే ఉత్సవ కమిటీ కన్వీనర్ల నియామకం

మునుగోడు : జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్లుగా మండలంలోని గంగోరిగూడెంకు చెందిన ఐతగోని విజయ్‌గౌడ్, బీరేల్లిగూడెంకు చెందిన బూడిద మల్లికార్జున్‌యాదవ్‌లను నియమిస్తూ బీసీ సంక్షేమశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా శివయాదవ్

చిట్యాల : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా చిట్యాల పట్టణానికి చెందిన దూదిమెట్ల శివయాదవ్‌ను నియమిస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

గుండెపోటుతో వీఆర్‌ఏ మృతి


నరేందర్ (ఫైల్)

మునుగోడు : మండలంలోని గూడపూర్ గ్రామ వీఆర్‌ఏగా పనిచేస్తున్న జిట్టబోయిన నరేందర్(37) ఆదివారం గుండెపోటుకు గురై మృతి చెందాడు. శుక్రవారం అస్వస్థతకు గురైన నరేందర్‌ను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ నరేందర్ ఆస్పత్రిలోనే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మొగిలయ్యకు సన్మానం


సన్మానిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

కేతేపల్లి : బలగం సినిమా క్లైమాక్స్‌లో కన్నీళ్లు పెట్టించేలా పాట పాడిన బుడగ జంగాల కళాకారులు పస్తం మొగిలయ్య–కొమురమ్మ దంపతులను కేతేపల్లి మండలానికి చెందిన అఖిల భారత యాదవ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. వరంగల్ పట్టణంలో నివాసం ఉంటున్న మొగిలయ్య దంపతులను కలిసి సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కేతేపల్లి మాజీ జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ వెంకటనర్సయ్యయాదవ్, సర్పంచ్ జటంగి ముత్తమ్మ, బడుగుల శేఖర్‌యాదవ్, సుభాష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే బెల్టులు అందజేత

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని షిర్డీ సాయిబాబా కల్యాణ మండపంలో ఆదివారం జిల్లా స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. వివిధ మండలాల నుంచి మొత్తం 63 మంది విద్యార్థులు పాల్గొని తమ బెల్టులను అప్‌గ్రేడ్ చేసుకున్నారు. ఉత్తీర్ణత సాధించిన 45 మందికి ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, విశ్వనాథ్, రామకుమార్ బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. నిర్వాహకులు అంతటి సోములుగౌడ్, మాస్టర్లు వంటిపాక శివ, ఆర్.విజయ్‌కుమార్, అంజి, సాయి, సింధు, అర్చన, శివరాం, సబిత, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

నకిరేకల్ : ఈ నెల 10 నుంచి 15 వరకు జరిగే జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభల ప్రచార పోస్టర్‌ను నకిరేకల్‌లో పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు అంబటి చిరంజీవి, డివిజన్ నాయకుడు ఆరె అనిల్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల అనిల్, రేహన్, నవీన్, జానీ, రాంబాబు, రమేష్, శాంతికుమార్ పాల్గొన్నారు.

12న ఆత్మీయ సమ్మేళనం

చండూరు : ఈ నెల 12న చండూరులో జరిగే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బీఆర్‌టీయూ(భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్) జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో జరిగిన కొండాపురం, పుల్లెంల, బంగారిగడ్డ, దోనిపాముల ఎంపీటీసీల పరిధిలోని గ్రామాల బీఆర్‌ఎస్ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బొడ్డు సతీష్, ఉజ్జిని అనిల్‌రావు, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కరువు !

- డ్రెయినేజీలు లేక అవస్థలు
- గత్యంతరం లేక రోడ్లపైకి మురుగు వదులుతున్న ప్రజలు
- సామూహిక టాయ్‌లెట్లు, తాగునీటి వసతి లేక ఇక్కట్లు


శాలిగౌరారంలో డ్రెయినేజీ లేని ప్రధాన రోడ్డు

శాలిగౌరారం : పేరుకు మండల కేంద్రం.. కానీ ప్రజలకు మౌలిక వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. శాలిగౌరారం మండల కేంద్రంలో కనీస మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా మండల కేంద్రంలో మెయిన్ రోడ్లకు ఇరువైపులా డ్రెయినేజీలు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు.

రోడ్లపైకి మురుగు నీరు..

శాలిగౌరారం మండల కేంద్రంలో నకిరేకల్–మోత్కూరు, శాలిగౌరారం–భైరవునిబండ రోడ్లు ఉన్నాయి. ఈ రోడ్లకు ఇరువైపులా దుకాణాలు, నివాస గృహాలు ఉన్నాయి. ప్రధానంగా శాలిగౌరారం–భైరవునిబండ రోడ్డు వెంట తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, బ్యాంకులు ఉన్నాయి. కానీ ఈ రెండు రోడ్లవెంట డ్రెయినేజీలు లేకపోవడంతో ఆయా దుకాణాలు, నివాస గృహాల్లోని ప్రజలు ఇళ్లలోని వ్యర్థపు నీటిని బయటకు వదలలేక ఇళ్లలోనే నిల్వ ఉంచుకోవలసి వస్తుంది. రాత్రి వేళల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిన తర్వాత ఇళ్లలోని వ్యర్థపు నీటిని రోడ్లమీదకు వదులుతున్నారు. రోడ్లపై మురుగునీరు ప్రవహించడంతోపాటు గుంతల్లో నిల్వ ఉండడం వల్ల దుర్వాసన వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

తాగునీరు, సామూహిక టాయిలెట్స్ శూన్యం

మండల కేంద్రానికి నిత్యం వందలాది మంది వివిధ పనులకోసం ప్రభుత్వ కార్యాలయాలకు, వస్తువుల కొనుగోలు కోసం రాకపోకలు సాగిస్తున్నారు. కానీ వారికి తాగునీటి సౌకర్యం లేకపోవడం గమనార్హం. అదేవిధంగా సామూహిక మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే మహిళలు పడే బాధలు అన్నీఇన్నీ కావు. ఏళ్ల తరబడి ప్రజలు సమస్యలు ఎదుర్కొంటుంటే కనీసం మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆలోచించే వారు లేకపోవడం విచారకరమని మండలంలోని ప్రజలు వాపోతున్నారు.

దుర్వాసన తట్టుకోలేకపోతున్నాం



మండల కేంద్రంలో రోడ్డు వెంట డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగునీటిని ఇళ్లలోనే నిల్వ చేసుకుంటున్నాం. హోటళ్లు, ఇతర వ్యాపార దుకాణాల నిర్వాహకులు వ్యర్థపు నీటిని రోడ్లపైకి వదులుతున్నారు. దీంతో దుర్వాసన తట్టుకోలేకపోతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టి సైడ్ డ్రెయినేజీలు నిర్మించాలి.

– కొయ్యడ సుజాత, శాలిగౌరారం, మార్కెట్

నిధులు సరిపడా లేవు



గ్రామపంచాయతీలో పెద్ద డ్రెయినేజీల నిర్మాణానికి నిధులు సరిపడా లేవు. దుకాణాల యజమానులు, నివాస గృహాలవారు రోడ్డు బౌండరీలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. దీంతో రోడ్లవెంట డ్రెయినేజీ నిర్మాణం కష్టతరంగా మారింది. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అధునాతన డ్రెయినేజీల నిర్మాణంతోపాటు ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం.

– బట్ట హరిత, సర్పంచ్, శాలిగౌరారం

మీరే నా బలగం.. మళ్లీ దీవించండి


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : ఒక్కసారి అవకాశం ఇవ్వడంతో గతంలో ఏ ఎమ్మెల్యే చేయనంత అభివృద్ధి చేసి నల్లగొండ రూపురేఖలు మారుస్తున్నానని, మీరే నా బలగం.. నా బలం మరోసారి దీవించండి అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. రూ. 1200 కోట్లు తెచ్చి నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు 30 శాతం పూర్తయ్యాయని, మిగతా పనుల పూర్తికి మరో రెండేళ్ల సమయం పట్టనున్నందున, పనులు చేయడానికి తనకు మరోమారు అవకాశం ఇవ్వాలన్నారు. మే ఒకటి నుంచి మీ (ఎమ్మెల్యే) బిడ్డ ఇంటింటికి వస్తాడని, ఏ సమస్య ఉన్నా తీరుస్తానని తెలిపారు. జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొన్ని పార్టీలు మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వస్తున్నాయని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నల్లగొండను అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేను గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే, జెడ్పీ పంపిణీ చేశారు. అంతకు ముందు పెద్ద గడియారం సెంటర్ నుంచి భారీ ర్యాలీగా రెడ్డి హాస్టల్‌కు చేరుకున్నారు. ఈ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, కటికం సత్తయ్యగౌడ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సుంకరి మల్లేష్‌గౌడ్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఆలకుంట్ల నాగరత్నంరాజు, అభిమన్యు శ్రీనివాస్, పంకజ్ యాదవ్, ఎంపీపీ కరీంపాషా, జమాల్‌ఖాద్రీ, కొండూరు సత్యనారాయణ, మాలె శరణ్యారెడ్డి, బోనగిరి దేవేందర్, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, సమి, బోయినపల్లి శ్రీనివాస్ పున్న గణేశ్, ప్ర దీప్‌నాయక్, అంజిబాబుయాదవ్, రూప, జయప్రద, పసల శౌరయ్య, పూజిత శ్రీను పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో తిరగండ్లపల్లి, యరగండ్లపల్లి, మర్రిగూడ, వట్టిపల్లి, దామెరభీమనపల్లి గ్రామాల బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు చేయలేని పనులను కేసీఆర్ సుసాధ్యం చేశారని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, మిషన్ భగీరథ వంటి అనేక సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయన్నారు. ఉప ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ గొరెటి వెంకన్నను సన్మానించారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్లు పందుల యాదయ్యగౌడ్, బాలం నర్సింహ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు

మర్రిగూడ : ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, మారగోని సుధీర్‌కుమార్, ప్రవీణ్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు : ఎన్‌ఎస్‌యూఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కల్లెట్ల మారయ్య సాగర్, మల్లూరుకర్ దేవా, బొమ్మకంటి శేఖర్, శ్రీను, గండూరి నర్సింహ, చొప్పరి లింగయ్య, మహమ్మద్ జన్ను, వేంపాటి సంతోష్, సోము లింగస్వామి, బుషిపాక శంకర్, ఆవుల అశోక్, చొప్పరి రాజు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడితో దూడ మృతి

మునుగోడు : మండలంలోని కల్వలపల్లి గ్రామంలో గేదె దూడపై కుక్కలు దాడిచేసి చంపేశాయి. ఈ సంఘటన ఆదివారం జరిగింది. గ్రామస్తులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. పంతంగి లక్ష్మయ్యకు చెందిన గేదెకు ఇటీవల దూడ పుట్టింది. దానిని తన ఇంటి వద్ద ఉంచగా ఆ గ్రామంలోని కుక్కలు ఒక్కసారిగా దాడిచేసి చంపేశాయి.

మునుగోడు–హైదరాబాద్ బస్సు సర్వీసు ప్రారంభం

మునుగోడు : తెల్లవారుజామున మునుగోడు నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుకున్న మునుగోడు ప్రజల కోరిక నెరవేరింది. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ డిపో బస్సు సర్వీసును ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. ఆ బస్సు రాత్రి 7.30 గంటలకు దిల్‌సుఖ్‌నగర్ డిపో నుంచి బయలుదేరి రాత్రి 9.30 గంటలకు మునుగోడుకు చేరుకుంటుంది. తిరిగి తెల్లవారుజామున 5 గంటలకు మునుగోడు నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్తుంది. మునుగోడు మండల ప్రజలు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు, మండలంలోని ప్రజాప్రతినిధులు కోరారు.

బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారు

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పి చరమగీతం పాడుతారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు దేశ వ్యాప్తంగా ఎక్కడ మంచి పేరు వస్తుందో అని కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం కోసమే హైదరాబాద్‌లో మోదీ సభ పెట్టారని ఆరోపించారు. తెలంగాణకు మోదీ ఏం చేశారో చెప్పకుండా కేసీఆర్ కుటుంబంపై విమర్శలు చేయడాన్ని ఖండించారు. అధికార దాహంతో బీజేపీ నేతలు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహిందర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, నాయకులు మాద నగేష్, మురారిశెట్టి కృష్ణమూర్తి, సోమ యాదగిరి, పెండెం సదానందం, బానోతు వెంకన్న, రాచకొండ వెంకన్నగౌడ్, గుర్రం గణేశ్, దైద పరమేషం, వలీ, చిట్యాల అశోక్, బండమీది శంకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు


నల్లగొండలో మరియగిరి చర్చిలో కేక్ కట్ చేస్తున్న వన్‌టౌన్ సీఐ గోపి


కేతేపల్లి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న మతగురువులు


కట్టంగూర్ : చిన్నపురి నిష్కళంకమాత చర్చిలో..

కేతేపల్లి : ఏసుక్రీస్తు పునర్జన్మించిన రోజైన ఈస్టర్ వేడుకలను మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఇనుపాముల, కేతేపల్లి, భీమారం, రాయపురం, చెర్కుపల్లి తదితర గ్రామాల్లో ఉన్న చర్చిల్లో ఈస్టర్ సందర్భంగా ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేతేపల్లిలోని జపమాలమాత చర్చి, రాయపురంలోని పునీత రాయప్ప, భీమారం చర్చిలలో కొవ్వొత్తులు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో మత గురువులు ప్రాంచీస్, జోసెఫ్, చర్చి కమిటీ ప్రతినిధులు పసల ఆరోగ్యం, మాదాను విజయరాజు, బాలస్వామి, పాలిశెట్టి జోజప్ప, పసల జోజప్ప, బందా జోసెఫ్, జయరా జు, అమర్‌కుమార్, కాటా విజయ్‌పాల్, గుప్పింరాయప్ప, పసల ధనరాజ్, గంగారపు శౌరి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని చిన్నపురి గ్రామంలో గల నిష్కళంకమాత దేవాలయం చర్చిలో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ గ్రెగోరీ ప్రత్యేక పార్థనలు చేశారు. విన్సెంట్, బాబు, విమల, మరియమ్మ, ఫాతిమా, ఆరోగ్యయ్య, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : పట్టణంలోని మౌంట్ సీయోన్ చర్చిలో ఈస్టర్ వేడుకలను ఆదివారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన కార్యక్రమాలు చేశారు. సీయోన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రేచల్ సేతు, బ్రదర్ యోహాను పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగొండలోని పలు చర్చిల్లో ఈస్టర్ వేడుకలు నిర్వహించారు.

నర్రా రాఘవరెడ్డికి నివాళి


నకిరేకల్‌లో నర్రా రాఘవరెడ్డి ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న నాయకులు

చిట్యాల : మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఆయన విగ్రహానికి ఆదివారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. వెలిమినేడులో రాఘవరెడ్డి చిత్రపటానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వట్టిమర్తిలో జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీను, నారబోయిన శ్రీనివాసులు, రుద్రారపు పెద్దులు, ఐతరాజు నర్సింహ, మేడి సుగుణమ్మ, మెట్టు నర్సింహ, గుడిసె లక్ష్మీనారాయణ, వెలిమినేడులో మండల కమిటీ సభ్యులు నెల్లికంటి నర్సింహ, అర్రూరి శంభయ్య, నాతి వెంకట్రామయ్య, పంది నరేష్ పాల్గొన్నారు. అదేవిధంగా వట్టిమర్తిలో నర్రా రాఘవరెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, రవీందర్‌రెడ్డి, మేడి శ్రీనివాస్, దుబ్బ కుమారస్వామి, మల్లేష్‌గౌడ్, సత్యం పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి(నల్లగొండ) : గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. నర్రా రాఘవరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా తిప్పర్తిలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో ఉచిత కంప్యూటర్ శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, అశోక్‌రెడ్డి, భీమగాని గణేశ్, ఆకిటి లింగయ్య, పుల్లెంల శ్రీకార్, గంటెకంపు రమణయ్య, చెనగోని వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి 8వ వర్ధంతిని సీపీఎం నాయకులు ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మురారి మోహన్, చిలుముల రామస్వామి, గడగోజు రవీంద్రాచారి, ఊట్కూరి యాదయ్య, దండెంపల్లి శ్రీను, రామకృష్ణ, నాగులపాటి మల్లేష్, పందుల లింగయ్య, ముస్కు మారయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

నకిరేకల్ : నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని నకిరేకల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాళ ప్రమీల పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు వంటిపాక వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు మర్రి వెంకటయ్య, సాకుంట్ల నర్సింహ, నాగమణి, కృష్ణారెడ్డి, సైదులు, శశికళ, అంజయ్య ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చిట్యాల : ఉద్యోగ నోటిఫికేషన్‌లు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని నకిరేకల్ నియోజకవర్గ వైఎస్సార్‌టీపీ కో ఆర్డినేటర్ పోకల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల పిలుపు మేరకు టీ–సేవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాలలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. చిట్యాల మండల అధ్యక్షుడు పల్లె రాజేందర్‌గౌడ్, రామన్నపేట, కట్టంగూర్ మండలాల పార్టీ అధ్యక్షులు మెడబోయిన వెంకటేశ్వర్‌యాదవ్, సురేష్‌కుమార్, చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడు దాసరి టోని, రాకేష్, సురేష్, వెంకట్ పాల్గొన్నారు.

నకిరేకల్ : నిరుద్యోగ యువత పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నకిరేకల్‌లో వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్ము శోభ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ 1200 మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పాటైన తెలంగాణలో కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే పదవులు అనుభవిస్తోందన్నారు. తెలంగాణలో ఏ వర్గానికి కూడా మేలు జరుగలేదన్నారు. కేసీఆర్ అవినీతి పాలన అంతమొందించే వరకు వైఎస్సార్ టీపీ పోరాటం ఆగదన్నారు. గుండు కరుణాకర్‌గౌడ్, ఏర్పుల వీరేందర్, మంద మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్రిక్తత నడుమ చలివేంద్రం తొలగింపు

నకిరేకల్ : రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నకిరేకల్ పట్టణంలో ఓ లాడ్జి ముందు తొలగింపు పనులు ఉద్రిక్తత మధ్య కొనసాగాయి. ఆదివారం మెయిన్ రోడ్డులోని ఓ లాడ్జి ఎదుట యజమాని వేమవరపు నర్సింహులు చలి వేంద్రాన్ని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంతో ప్రారంభించారు. ఆ లాడ్జి స్లాబు బయటకు ఉండడంతోపాటు దాని ఎదుట చలివేంద్రం ఏర్పాటు చేయడంతో రోడ్డు పనులు చేసే సిబ్బంది జేసీబీతో అక్కడి వచ్చి లాడ్జి స్లాబు తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో లాడ్జి యజమాని నర్సింహులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో నకిరేకల్ ఎస్‌ఐలు శంకర్, రంగారెడ్డి పోలీసులు బలగాలు అక్కడకు చేరుకున్నాయి. ఆ సమయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు వారిని అదుపులోకి తీసుకోవడంతో రోడ్డు సిబ్బంది జేసీబీతో లాడ్జి ముందు భాగాన్ని కూలగొట్టి చలివేంద్రం గుడారాన్ని కూడా తొలగించారు.


పోలీసులతో వాగ్వాదం చేస్తున్న దుకాణదారుడు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


చందుపట్ల హైస్కూల్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నకిరేకల్ : నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం 1991–92 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఆనాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దోసపాటి రాము, కొల్లు వీరేశం, పెరుమల్ల సైదులు, వంటిపాక సైదులు, కల్కూరి శ్రీనివాస్, కుంభం వెంకట్‌రెడ్డి, గుండు సత్యనారాయణ, అనురాధ, కరుణశ్రీ, రాంబాయి పాల్గొన్నారు.

డ్వాబ్‌లో ఆత్మీయ సమ్మేళనం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని డ్వాబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంధుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు గణేశ్, దినేష్‌రెడ్డి, వరుణ్‌లు రూ. 30 వేలు, మిగతావారు కలిపి రూ. 75 వేలను డ్వాబ్ సంస్థకు అందజేశారు. పది మంది కోసం పాఠశాల నడపడం సాధ్యకానందున, ఇప్పటివరకు స్వచ్ఛంద సేవా సంస్థగా నడిపామని, ఇకనుంచి స్వచ్ఛంద సేవా సంఘం అని డ్వాబ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి పరమేశ, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కోసం ఆత్మగౌరవంతో బతకాలి

శాలిగౌరారం : కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబ సభ్యులు పార్టీ కోసం ఆత్మగౌరవంతో బతకాలేగానీ ఇతర పార్టీలకు అమ్ముడుపోయికాదని టీ పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ఆత్మగౌరవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేసి బీఆర్‌ఎస్‌లోకి చేర్చుకుంటున్నారన్నారు. ముందుగా మండలకేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, ఆకారం సర్పంచ్ కందాల సమరంరెడ్డి, మాధారంకలాన్ ఎంపీటీసీ సోముల జనార్దన్, దండ అశోక్‌రెడ్డి, నక్క మల్లేష్, నరేశ్, వెంకట్‌రెడ్డి, అంజయ్య, రవి, వీరయ్య, శ్రీను, వెంకటయ్య, నర్సింహ, కృష్ణమూర్తి, దామోదర్, వెంకన్న, శ్రీనివాస రెడ్డి, శంకర్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని 45వ వార్డుకు చెందిన పోలె లక్ష్మి కుటుంబానికి, రూ.10వేలు, 6వ వార్డుకు చెందిన చిందా చంద్రకాంత కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయాన్ని ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ ఆదివారం అందజేశారు. ఆయన వెంట శివ, కోటిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రమేష్ తదదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మునుగోడు : సీఎం సహాయ నిధి కోసం మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకున్న మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన ఇరువురికి మంజూరైన చెక్కులను ఆదివారం ఆ గ్రామ బీజేపీ నాయకులు అందజేశారు. మాలిగయ్య సోమయ్యకు రూ. 60 వేలు, ఐతగోని రమణమ్మకు రూ. 20 వేల చొప్పున మంజూరుకాగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు.

విరాళం అందజేత


విరాళం అందజేస్తున్న మేఘారెడ్డి

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక ఎస్‌ఐ డి.సతీష్ రెడ్డి సూచన మేరకు అదే గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ నాయకుడు వేదిరె మేఘారెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని ఆదివారం సర్పంచ్ జాల వెంకన్నకు అందజేశారు. కెమెరాలు ఏర్పాటు చేసే సమయంలో మరో రూ.50 వేలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

అంబేడ్కర్ విగ్రహం ఎదుట అక్షరాభ్యాసం


అక్షరాభ్యాసం చేయిస్తున్న వెంకట్ దంపతులు

సాధారణంగా చిన్నారుల అక్షరాభ్యాసం ఏదేని గుడిలో చేయిస్తారు. అందుకు భిన్నంగా నల్లగొండ సివిల్ సప్లయ్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే వెంకట్ తన కుమారుడు సోహాస్ అక్షరాభ్యాసాన్ని ఆదివారం మర్రిగూడ బైపాస్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద చేయించారు. ఈ కార్యక్రమంలో భార్య కీర్తన, కుటుంబ సభ్యులు పెరిక గురుమూర్తి, లక్ష్మి, రవితేజ, దివాకర్‌లు పాల్గొన్నారు.

– సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్ నల్లగొండ